విశాలాంధ్ర కృష్ణా జిల్లా

'ఆసరా'తో మహిళలకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: అక్కచెల్లెళ్లకు రుణ విముక్తులను చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆసరా పథకం పేరిట సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూత ఇస్తున్నారని కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని విసి హాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుంచి వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత నిధులు నేరుగా స్వయం సహాయక పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 6,394.83 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయనున్న జమ చేసే కార్యక్రమంను వీక్షించారు. అనంతరం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మిలతో కలిసి లబ్ధిదారులకు వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత రూ. 295.02 కోట్ల నగదు మెగా చెక్కును అందచేశారు. వైఎస్సార్ ఆసరా ద్వారా వరుసగా నాల్గవ విడత నగదు జమ కావడంతో కొందరు మహిళల అభిప్రాయాలు తెలుసుకున్నారు. బొబ్బిలి లక్ష్మి దేవి మాట్లాడుతూ డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానంటూ అప్పట్లో పొదుపు సంఘాల మహిళలకు ఆయన ఇచ్చిన హామీని ఇప్పుడు సంపూర్ణంగా జగనన్న అమలుచేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందని బొబ్బిలి లక్ష్మీదేవి అన్నారు. తమ గ్రూప్ పేరు వాణి స్వయం సహాయక బృందం అని, చెప్పిన మాటను ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఖచ్చితంగా అమలుచేశారని ఈ విషయమై తమ గ్రూప్ సభ్యులు సంబరపడుతున్నారని తమను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ సహాయం ఎంతో గొప్పదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రూప్ పేరు ఉదయ అని చెబుతూ, జగన్ గారు పాదయాత్రలో హామీ ఇచ్చిన రుణమాఫీ సమయానికి తమ సభ్యులకు 2 లక్షల అప్పు ఉందని ఆ మొత్తాన్ని నాలుగు విడతల్లో జమ చేయడంతో గోల్డ్ కవరింగ్ పనులు చేసుకొనే తమబోటి చేతి వృత్తులు చేసుకునేవారికి ముఖ్యమంత్రి జగనన్నకు ఎంతో రుణపడి ఉంటామని రూపలత కృతజ్ఞతలు తెలియచేసారు. స్వయం సహాయక సంఘం పేరు లక్ష్మి దేవసేన గ్రూప్ అని టైలరింగ్ , పచ్చళ్ళు, అప్పడాలు, తినుబండారాలు తయారుచేయడం వాటిని దుకాణాలలో విక్రయిస్తామని తమ గ్రూప్ తరుపున గతంలో లక్షా 75 వేల రూపాయలు తీసుకున్నామని, 'వైఎస్సార్ ఆసరా' నాలుగో విడత క్రింద .. ఆ మొత్తం ఇప్పుడు రుణమాఫీ కావడం ఎంతో సంతోషంగా ఉందని బాల తెలిపారు.

తలుపులు తెరుచుకున్న అంగన్వాడీ కేంద్రాలు

విధులకు హాజరైన అంగన్వాడీ సిబ్బంది.

విశాలాంధ్ర-కూచిపూడి : డిసెంబరు 12వ తారీకునుంచి నిరవధిక సమ్మెకు తరలి వెళ్లిన అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంతృప్తి చెందిసమ్మె విరమించిమంగళవారం నుంచి విధులకు హాజరైనారు. గత నెల 15వ తారీఖున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ద్వారా అంగన్వాడీ కేంద్రాలను తెరిచిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల నుంచి విధులకు హాజరైన సిబ్బంది స్టాక్ రిజిస్టర్లను,నిలవ ఉన్న నిత్యావసరాలస్టాక్, బియ్యం తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిలో భాగంగానే కూచిపూడి-1వ నెంబర్ కేంద్రంలో సచివాలయమహిళా పోలీస్ జి భార్గవి, వాలంటీర్లు బి దివ్య, టి స్వాతి ల నుంచి బాధ్యతలను తీసుకున్నారు.

విద్యార్థులలో ఒత్తిడి తొలగించడమే లక్ష్యం : ఆసిఫ్

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించడమే ఏకైక లక్ష్యంగా తమ విద్యా సంస్థ కృషి చేస్తుందని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ మహమ్మద్ అసిఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం కేంద్రీయ విద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులలో ఒత్తిడి తొలగించేందుకే పరీక్ష సమయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్టు మహ్మద్ ఆసీఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. యోగా ధ్యానం తదితర ప్రక్రియలు విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించి శారీరక ఆరోగ్యాన్ని మానసిక వికాసాన్ని అందిస్తాయన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ఒత్తిడి లేని విద్య అత్యంత ఆవశ్యకమని అలాంటి విద్య అందించడానికి నైతిక విలువలు తో కూడిన విద్య ద్వారా భావి భారత పౌరులు ఉజ్వలమైన భవితను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పీజీటీ లు జే .సత్యనారాయణ, శ్రీమతి రెమ్యా, శ్రీ హేమంత్ కుమార్, హెచ్.ఎం. గ్లోరీ స్వరూప రాణి, ఆర్ట్ టీచర్ రెహన్ సైఫీ, టీజీటీ లు శ్రీ డి. వెంకటాచార్యులు, గగన్ దీప్ సింగ్, యశ్వర్ధన్, పి ఆర్ టీ ప్రజ్ఞమిత సాహెూ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే వైద్య సేవలు : జెడ్పీటీసీ ఎలిజిబెత్

విశాలాంధ్ర-గన్నవారం : ప్రజా ఇంటి వద్దే వైద్య సేవాలు అని గన్నవారాం జపిటిసి సభ్యులు అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. మంగళవారం గన్నవరం మండలం చినవుటపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ గోగులముడి విజయలక్ష్మి , ఎలిజబెత్ రాణి ప్రారంభించారు ఈ సంబర్బంగా అన్నవరపు ఎలిజా బెత్ రాణి మాట్లాడుతూ వైద్య సేవలు ప్రజల ఇంటికే వచ్చి చూసే అవకాశం రెండ సారి ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో సర్పంచి గోగుల ముడి విజయ లక్ష్మి, వైఎస్సార్ పార్టీ జిల్లా నాయుకులు గోగులముడి దుర్గారావు డా వి నాగజ్యోతి జనరల్ మేడిషన్, డా పి వంశీ క్రిష్ణ రాజు,డా ఎస్ కే కరిముల్లా మెడికల్ ఆఫీసర్ యన్ మల్లికార్జునరావు పంచాయితీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు .

మండలంలో వికసిత్ గ్రామసభలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : భారతదేశం అంతట కేంద్ర ప్రభుత్వ పథకాలు అందిస్తున్న విధానంపై భారత్ సంకల్ప యాత్ర గ్రామసభ సమావేశాలు మండలంలోని వెంట్రప్రగడ, మహేశ్వరపురం, రావులపాడు, దోసపాడు, గ్రామాలలో మండల శాఖ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంట్రప్రగడ సభలో ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, మహేశ్వరపురం గ్రామసభలో ఈఓ పి ఆర్ డి దేవరపల్లి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ షహనాజ్, ఫణి, డి టి వాణి, గ్రామ సర్పంచ్ జువ్వనపూడి రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, విఆర్ఓ భగవంతురావు, ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్. ఎ-3 పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 30వ తేదీ వరకు జరిగే ఎఫ్ ఏ (ఫార్మేట్ అసెస్మెంట్)-3 పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమైనాయి. మొవ్వ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు 5490 మంది పరీక్షలు కు హాజరవుతారని ఎంఈఓ-1 ఎన్ శివశంకరరావు, ఎంఈఓ-2 కే శ్రీ లక్ష్మి తెలిపారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 25వ తారీకు వరకు, ఆరు నుంచి పదవ తరగతి వరకు 30 వ తారీకు వరకు పరీక్షలు జరుగుతాయని వారు వివరించారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 21తో ముగిసిన ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్న విజేతలకు మంగళవారం సాయంత్రం జ్ఞాపికలను అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ కొండేటి ఇందిర మాట్లాడుతూ మండల స్థాయి విజేతలు నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొని పట్టుదలతో ఆడి మండలానికి అధిక బహుమతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. బుధవారం నిమ్మకూరులో క్రికెట్, జమిగొల్వేపల్లి లో ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ పామర్రు హైస్కూల్లో జరుగుతాయని, అలాగే 25న పామర్రు హై స్కూల్ లోనే కబడ్డీ పోటీలు కూడా జరుగుతాయని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలనిసూచించారు.

మొవ్వ టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీకి మూడు యూనియన్లు పోటీ

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 28న జరగనున్న మొవ్వ పంచాయితీ సమితి ఉపాధ్యాయ సహకార పరపతి సంఘానికి జరగనున్న ఎన్నికలలో మొవ్వ ఘంటసాల చల్లపల్లి మండలాల పరిధిలోని మూడు యూనియన్లు పోటీ చేస్తున్నాయి. ఐక్య ఉపాధ్యాయ సంఘం, ఏపీటీఎఫ్, యుటిఎఫ్ పోటీ చేస్తుండగా వారి వారి జిల్లా నాయకులతో కలసి ప్రచారాలు సాగిస్తున్నారు. ఏడు డైరెక్టర్ల స్థానాలకు 20 మంది పోటీ పడుతుండగా ఈ మూడు మండలాల్లోనే 126 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎవరికి వారు సొసైటీలో పాగా వేయాలని నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం గ్రామపంచాయతీ ఎన్నికలను తలపించేస్తోంది.

ఈ సొసైటీ కి పోటీ పడుతున్న డైరెక్టర్ల అభ్యర్థులు వీరే...

ఉప్పల నాంచారయ్య (బీరువా), ఓలేటి రమేష్ (బ్యాట్), కూతాడి నాగ సోమేశ్వరమ్మ (బ్యాటరీ లైట్), కూరేటి శివ నాగరాజు (బ్రష్), బొకినాల కృష్ణ (బకెట్), కొణతం మాధవరావు (కొబ్బరి చిప్ప), కొల్లూరి మోహనలత(మంచం), గరికపాటి వెంకటేశ్వరరావు (కప్పు సాసర్), చెన్ను రత్నమాణిక్యం (డీజిల్ పంపు), పాగోలు దుర్గాప్రసాద్(గౌను), పులుగుజ్జు వెంకట శివయ్య (ఫ్లయింగ్ ఫ్యాన్), బత్తుల కిషోర్ బాబు (గ్యాస్ సిలిండర్), భోగాది వాసుదేవరావు (గ్యాస్ పొయ్యి), మత్తి రత్నగిరి రావు (గాజుగ్లాసు), మన్నెం రవీంద్రబాబు (గాలిపటం), మాదివాడ వెంకట శ్రీనివాసరావు (కుండ), ముసి బోయిన శ్రీనివాసరావు (ప్రెషర్ కుక్కర్), మొవ్వ శివకుమార్ (ఉంగరం), మొహమ్మద్ ఇంతియాజ్ (రంపము), రాజులపాటి శ్రీనివాసరావు (కత్తెర) లుపోటీ పడుతున్నారు. ఇదే విషయాన్ని ఎన్నికల అధికారి కే.ఎస్.ఆర్.మూర్తి ప్రకటించారు.

గూడూరులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

విశాలాంధ్ర-గూడూరు: పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల.రమేష్ (రాము) గూడూరు మండలం గూడూరు గ్రామ సచివాలయం 1 పరిధిలో మంగళవారం చిన్న హైస్కూల్ ఆవరణయందు రెండవ విడత " జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించి సభకు వచ్చిన ప్రజలకు ఆరోగ్య సురక్ష గురించి తెలియపరచి ఉచిత మందులు పంపిణీ చేసిన పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల.రమేష్ (రాము) . ఈ కార్యక్రమంలో గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా.మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల.సురేష్ రంగబాబు, సర్పంచ్ లింగం.సులోచనారాణి విజయకుమార్ , ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ గౌరిపర్తి. రవికుమార్ , కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ మోటే పల్లి. రత్నారావు , మండల పార్టీ అధ్యక్షులు పర్ణం. పెదబాబు , వైస్ ఎంపిపి నేతల. కుటుంబరావు , మండల యువత అధ్యక్షులు జక్కా రాజేష్ , వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసి లు, ఆర్ బి కె చైర్మన్ లు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బహుజన పార్టీల సమాఖ్య చైర్మన్‌గా జైభీమ్ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బహుజన పార్టీల సమాఖ్య చైర్మన్‌గా జై భీమ్ నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం గాంధీనగర్ లోని ఒక హెూటల్‌లో బహుజన పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జై భీమ్ నాగేశ్వర రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రాన్ని 4 జోనల్స్ గా విభజించి జోనల్ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి జోన్ లో వీలైనంత త్వరగా జోనల్ సమావేశాలు ఏర్పాటు చేసిన తర్వాత వచ్చే నెలలో అమరావతి లో ఒక పెద్ద భారీ బహిరంగ సమావేశం ఏర్పాటు చేయాలని జేఏసీ నిర్ణయించటం జరిగిందన్నారు. ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మద్దు అంకయ్య, ఇండియన్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు, ప్రభుద్ధ రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర కార్యదర్శి పిట్టా వరప్రసాద్, జై భీమ్ పార్టీ అధ్యక్షులు పీటర్ డేనియల్, అదపాక సూరిబాబు, చర్చిల్, విజయ రాజు, మాదాసి ఫకీరప్ప, సత్యనారాయణ, రాజు, కుమార్, దళిత యువజన చైతన్య పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తమనం భూషణం, పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి రాని జాతి అంతరించి పోతుందన్న బాబాసాహెబ్ అంబేద్కర్ సూచనలు పరిగణనలోకి తీసుకుని ఐక్య పోరాటంతో రాజ్యాధికారం దిశగా జె ఏ సి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జేఏసీ అధ్యక్షులుగా జై భీమ్ నాగేశ్వరరావు, సభ్యులుగా ఇతర పార్టీల రాష్ట్ర అధ్యక్షులును ఎన్నుకున్నట్లు తెలిపారు.

చంద్రశేఖర్ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని పెదపూడి గ్రామంలో ఈనెల 17వ తేదీన ఆటోఢీకొనితీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ చనిపోయిన మానేపల్లి చంద్రశేఖర్ కుటుంబానికి మంగళవారం వైయస్సార్ భీమా కేంద్రం పదివేల రూపాయలను మట్టి ఖర్చులు కోసం అందజేశారు. నామిని గా ఉన్న మృతునిభార్యకు సర్పంచ్ తాతారజిని ద్వారా పంచాయతీ కార్యదర్శి ఎడివిఎల్ ప్రసాద్ సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, వాలంటీర్ లక్ష్మి తిరుమల పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : భవిష్యత్తు తరాలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గొప్పతనాన్ని తెలిసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సామాజికవేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. మంగళవారం జాతీయ నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఆర్‌కె వారియర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాకర్ల వీధిలోని చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలతో నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.కె మాట్లాడుతూ దేశ స్వతంత్ర సాధనలో చంద్రబోస్ సొంత ఆర్మీని స్థాపించి పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ నాగసాయి, శివ,చరణ్, తదితరులు పాల్గొన్నారు. టిడిపి అధ్వర్యంలో... టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల అధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. నేతాజీ వంటి గొప్ప నేత మరణ వివరాలు కూడా భారత ప్రభుత్వం వద్ద లేకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు అల్లాడ శ్రీనివాసరావు, గద్దం ప్రకాష్ దాస్,మానం రమేష్ పలువురు టిడిపి, జనసేన నేతలు పాల్గొన్నారు.

నేడు జెడ్పీ చైర్మన్ మండల పర్యటన

విశాలాంధ్ర-కృత్తివెన్ను : నేడు చినగొల్లపాలెం గ్రామంలో జరగనున్న అసరా పంపిణీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక హాజరు కానున్నారని మండల వైసీపీ కన్వీనర్ వైదాని వెంకటరాజు మంగళవారం ఒక పాటలో తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో భాగంగా అసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి పెడన ఇన్చార్జి ఉప్పాల రాముతో కలిసి జడ్పీ చైర్మన్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, లబ్దిదారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేతాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : దేశ స్వాతంత్రం కోసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం, స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో గల ఆటోవర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు జి.కోటేశ్వరరావు మరియు చాపరాల రాజేశ్వరరావు(రాజా) స్థానిక మంచినీటి చెరువు వద్ద గల నేతాజీ విగ్రహాన్ని అలంకరించి పూలమాలలు వేసి నివాళు లర్పించి మిఠాయిలు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత యువత నేతాజీ స్ఫూర్తితో నిర్భయత మరియు దేశభక్తిని పెంపొందించుకోవాలని, సవాళ్లను ఎదుర్కొని బలంగా నిలబడేలా తయ్యారవాలని సూచించారు.వలస పాలనను నిర్భయంగా వ్యతిరేకించేలా భారతీయులను ప్రేరేపించిన నేతాజీ యొక్క అసమానమైన ధైర్యాన్ని మార్గదర్శకంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు నాగూర్,ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఫలాలు : సుందరకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణల వలన ప్రజలకు నేరుగా ఫలాలు అందుతున్నాయని కృష్ణా విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ఆచార్య సుందర కృష్ణ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం లోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి అంశం పై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బటన్ నొక్కడం ద్వారా ప్రమేయం లేకుండానే లబ్దిదారుల అకౌంట్ లో డబ్బు జమ అవుతుంది అన్నారు. వ్యవసాయ రంగం లో తీసుకొచ్చిన మార్పులు పై ఐ ఐ ఎం లక్నో, ఆచార్యులు సూర్య భూషణ్ దాస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం ద్వారా ఎక్కువ మంది ఉపాధి పొందడానికి ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలను అందిస్తోందని చెప్పారు. రైతు భరోసా లాంటి కార్యక్రమం ఇందుకు చక్కటి ఉదాహరణ అన్నారు. మహిళా సాధికారత పై వాశవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా బి కీర్తి మాట్లాడుతూ మహిళలు తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా ఆలోచించే విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. వారిలో ప్రశ్నించే ధైర్యం రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో డా ఎన్ ఉషా, సహాయ ఆచార్యులు డా రామ శేకర్ రెడ్డి, పలువురు సహాయ ఆచార్యులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కూచిపూడిలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో మంగళవారం వైద్య సిబ్బంది నిర్వహించిన పరీక్షలలో 95 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కింద కొనసాగిన ఈ శిబిరంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఎం. వేద రాజ్ పరీక్షలు నిర్వహించగా సూపర్వైజర్ బి విజయ్ కుమార్,కూచిపూడి సబ్ సెంటర్ సిహెచ్‌ఓ కే దివ్య, 104 కే కోమలి, ఆశా వర్కర్స్ సహకరించారు. రోగులు కూచిపూడి, బార్లపూడి గ్రామాల నుంచి తరలివచ్చారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష పరీక్షలు నిర్వహిస్తారని మైకులో విస్తృత ప్రచారం చేయడంతో తరలివచ్చిన రోగులకు ఆరోగ్య సురక్ష తాత్కాలికంగా వాయిదా పడినట్లు పేర్కొనడంతో నిరాశ చెందారు.

పేదల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండోవిడుత కార్యక్రమం ఈ రోజు మండలంలోని చంద్రాల గ్రామంలో నిర్వహించారు. గ్రామ పరిధిలోని మహిళలు,వృద్ధులకు ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్యులు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. కార్యక్రమములో చంద్రాల గ్రామ సర్పంచ్ కె.అర్జున రావు, డాక్టర్ గోపాల్ నాయక్ వారి వైద్య బృందం, కంటి వైద్యులు మరియు చంద్రాల పంచాయతీ కార్యదర్శి ఎలిషారావు, గ్రామసచివాలయ కార్యదర్శి రాజేష్ , సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రచారంలో ఉపాధ్యాయ అభ్యర్థులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 28న జరిగే మొవ్వ పంచాయతీ సమితి ఉపాధ్యాయ సహకార పరపతి సంఘం ఎన్నికలలో పోటీ చేస్తున్న ఐక్య ఉపాధ్యాయ అభ్యర్థులుఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఈ యూనియన్ తరపున ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ వేయగా ఒకరు ఉపసంహరించుకోవడంతో ఆరుగురు పోటీలో ఉన్నారు. పోటీలో ఉన్న కృష్ణ బొకినాల(బకెట్), కొణతం మాధవరావు (కొబ్బరిచిప్ప), కొల్లూరి మోహన లత (మంచం), చెన్ను రత్న మాణిక్యం (డీజిల్ పంపు), మాదివాడ వెంకట శ్రీనివాసరావు (కుండ), ముసిపోయిన శ్రీనివాసరావు (కుక్కర్)లు పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారాన్నిమొవ్వ మండలంలోని పెదపూడి ఎంపీ యుపి ఎలిమెంటరీ పాఠశాల నుంచి ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు పి. కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు కంచర్ల నిర్మల తదితరులకు తమ నమూనాబ్యాలెట్ పేపర్లను అందజేసి ప్రాధాన్యత క్రమంలో తొలిఓటుతమకు వేసి గెలిపించడానికి సహకరించాలని కోరారు.

వేగవంతంగా కులగణన సర్వే

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : ఆంధ్రప్రదేశ్ అంతటా వేగవంతంగా జరుగుతున్న కులగణన కార్యక్రమం గుడ్లవల్లేరు మండలంలో సంతృప్తికరంగా సాగుతుందని మండల తహశీల్దార్ రెహమాన్ మస్తానా ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సర్వే నిర్వహణలో భాగంగా కులాల వారీగా వివరాలు, నివాసంలో ఎంత మంది ఉంటున్నదీ వాలంటీర్లతో పాటు సంబంధిత సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించి అనంతరం బయోమెట్రిక్ ద్వారా కుటుంబ పెద్ద అథెంటికేషన్ తీసుకుంటున్నరన్నారు .అలాగే క్షేత్రస్థాయిలో ఏవిధంగా సర్వే జరుగుతున్నదీ మండలస్థాయి అధికారులంతా ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామని నిర్ణీత సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా ఈ కులగణన సర్వే పూర్తి చేసేందుకు మండలంలోని సిబ్బంది మొత్తం కృషి చెయ్యాలని ఆయన కోరారు.

ప్రకటన

కృష్ణాజిల్లా, అయినంపూడి గ్రామం, పమిడిముక్కల మండలం కాపురస్తులు **కూడేటి వెంకటేశ్వరరావు గారి కుమారుడు కూడేటి గంగాధరరావు** గారి సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు దిగువ తెలిపిన షెడ్యూలాస్తి కొనుగోలు నిమిత్తం పోరంకి గ్రామ, పెనమలూరు మండలం కాపురస్తులు **గొర్రెపాటి నాగేశ్వరరావు గారికి** చెందిన దిగువ తాలుకా షెడ్యూలాస్తి కొనుగోలు నిమిత్తం **దీ. 07-12-2023**న ఒక విక్రమ అగ్రిమెంటు పొందియున్నారు. సదరు **గొర్రెపాటి నాగేశ్వరరావు** గారు పోరంకి గ్రామ కాపురస్తులు **(1) చిట్టా వెంకటరత్నం మరియు విజయవాడ టౌన్, విద్యాధరపురం కాపురస్తులు కోలా సత్యనారాయణ గారి కుమారులు (2) కోలా శ్రీనివాసరావు (3) కోలా పృద్విరాజ్ మైనర్ అయినందున వారి తరపున తండ్రి కోలా శ్రీనివాసరావు గారి** వద్ద నుండి **దీ. 16-02-2006**న కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నందు నమోదు కాబడిన విక్రయ **దస్తావేజు నెం. 5786/2006** ద్వారా కొనుగోలు చేసి నేటి వరకు సదరు **గొర్రెపాటి నాగేశ్వరరావు** గారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నది. త్వరలోనే నా క్లయింటు సదరు షెడ్యూలాస్తిని తన పేరిట రిజిస్ట్రరు చేయించుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. కావున షెడ్యూలాస్తిపై జరుపు లావాదేవీలు, క్రయ, విక్రయ ప్రక్రియలపై ఎవ్వరికైనా, ఎటువంటి అభ్యంతరములు, మైనర్ క్లయిమ్‌లు, కోర్టు జప్తులు, మనోవర్తి చార్జీలు వగైరాలు ఉన్నచో, రిజిస్ట్రరు పోస్టు ద్వారా తమ తమ అభ్యంతరములు ఈ దిగువ తెల్పిన చిరునామాకు వారం రోజులలో తెలియపరచగలరు. తదుపరి క్లయిములు నా క్లయింటును ఏ విధంగాను బైండు చేయజాలవని తెలియపరచడమైనది.

షెడ్యూలు : కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ ఆర్.యస్.నెం. 379/1 దాఖలా చ.గ. 77.77లు నివేశన స్థలమున్ను, దీని యందు గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్లు గల ఇల్లు వగైరాలు గల ఆస్తికి **హద్దులు : తూర్పు** : చిట్టా ప్రకాశరావు గారి ఆస్తి, **దక్షిణం** : అప్పర్ ప్రైమరీ స్కూలు, **పడమర** : మోపిదేవి వీర వెంకయ్య గారి ఆస్తి, **ఉత్తరం** : పంచాయతీ రోడ్డు.

బైరెడ్డి వివేకానందమూర్తి, న్యాయవాది
టెలిఫోన్ కాలనీ, భవానీపురం, విజయవాడ-12
సెల్ : 98482 78125

సీడీపీఓకి జాయినింగ్ రిపోర్టులు

విశాలాంధ్ర-కూచిపూడి : అంగన్వాడి నేతలతో ప్రభుత్వం నిర్వహించిన చర్చలు సఫలీకృతం అవ్వడంతో సోమవారం రాత్రి మొవ్వసిడిపిఓ కార్యాలయం సిబ్బందితో సందడిగా మారింది.. మంగళవారం నుంచి విధుల్లోకి హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశించడంతో గత 40 రోజులకు పైగా సమ్మె చేస్తున్న సిబ్బంది జాయినింగ్ పత్రాలను సిడిపిఓ పి. భానుమతికి రాత్రి అందించేశివారు.. మొవ్వ ఐసిడి ప్రాజెక్టు పరిధిలోని 185 కేంద్రాలలో సమ్మె చేస్తున్న సిబ్బంది హాజరైనారు. అంగన్వాడి సిబ్బంది 11 డిమాండ్లను పరిష్కారం చేస్తూ తీసుకున్న నిర్ణయాలు తో నాయకులు సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు యూనియన్ నేతలు మాట్లాడుతూ తమకు అన్న విధాలఅండదండలుగా ఉన్న కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, సిఐటీయు తదితరయూనియన్లకు, రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొవ్వ, నిడుమోలు, కూచిపూడి, ఘంటసాల, శ్రీకాకుళం, చల్లపల్లి,లక్ష్మీపురం సెక్టర్ల సూపర్వైజర్లు పాల్గొన్నారు.

7వ వార్డులో 'భవిష్యత్ కార్యక్రమం'

విశాలాంధ్ర-గుడివాడ : టిడపి ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మంగళవారం 7వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని జనసేన పార్టీల నేతలతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు తేనెల ఏడుకొండలు, పెద్ది రమణ, ఓలేటి రమేష్ ,కునుకు మోహన్‌మురళి, కోసూరి ఆంజనేయులు, సుంకర వెంకట్, వాసా నవీన్, గోర్జీ సత్యనాయణ, లింగం ప్రసాద్, కొడమల గంగాధర్, సాయన రాజేష్, టిడిపి, జనసేన అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

బందర్‌లో వరుస చోరీలు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : ఎప్పుడు లేని విధంగా దొంగతనాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. నగరంలో కొన్ని రోజుల నుండి ఏదో ప్రాంతంలో దొంగతనాలు పోలీసులకు సవాల్ గా మారింది. పట్టపగలు ధాన్యం వ్యాపారింటిలో చోరీ, పట్టణంలో ప్రముఖ ఫోటో స్టూడియోలో షాపు సీలింగ్ ద్వారా ప్రవేశించి కెమెరాలు చోరీ సంఘటన మరువకముందే రాత్రి మరో ఘటన. 2003 చివరినాటికి కృష్ణాజిల్లా 9.404 కేసులతో 15వ స్థానం కి దిగజారడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.తాజాగా స్థానిక శ్రీనివాస్ నగర్ కాలనీలో దత్తాత్రేయులు కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగకు హైదరాబాద్ వెళ్లారు. ఈరోజు వచ్చేసరికి తలుపులు పగలగొట్టి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సుమారు 140 గ్రాముల బంగారం, వెండి వస్తువులు, రూ: 80 వేలు నగదు చోరీకి గురైందని బాధితులు క్రాంత్ తెలిపారుసమాచారం అందుకున్న చిలకలపూడి సిఐ సతీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ విజయవాడ దాసరిభవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు, సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్ కోశాధికారి ఆర్ పిచ్చయ్య, ప్రజానాట్యమండలి జిల్లా ఇంచార్జ్ లంక దుర్గారావు పాల్గొన్నారు. ఈ మహాసభలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె నజీర్ జిల్లా అధ్యక్షులు బల్లి వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శిగా జేఎం. సుబ్రహ్మణ్యం(శర్మ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా శాఖమూరి రంగారావు ,ఉపాధ్యక్షులుగా ఎస్ ఎం ఆలీ, సహాయ కార్యదర్శి మేకల కుమారి, కోశాధికారి కేవీ భాస్కరరావు ,కార్యవర్గ సభ్యులుగా దోనేపూడి సూరిబాబు, ఐతా ఆంజనేయులు, పగిడి కత్తుల రాము, ఎస్ కే భాష, గేర దేవరాజ్, కాళ్ల చిన్నప్ప, కొండపల్లి అప్పారావు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ప్రజానాట్య మండలి ముఖ్య సలహాదారులుగా ఆర్ పిచ్చయ్య, వెంకటరత్నం ఎన్నికయ్యారు.

ఏఐవైఎఫ్ నాయకులు ఓటిపులి దుర్గారావు మృతి

విశాలాంధ్ర-విజయవాడ : ఏఐవైఎఫ్ నాయకులు 18 వ డివిజన్ పార్టీ సభ్యులు ఓటిపులి దుర్గారావు(30) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు దుర్గారావుకి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దుర్గారావు 10 సంవత్సరాలుగా యువజన సమాఖ్యలో చురుకగా పనిచేస్తున్నారు. ఆయన కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తున్నారు. ఆయన మరణ వార్త తెలిసిన తరువాత సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య స్థానిక పార్టీ కార్యదర్శులు అంబటిపూడి మోహన్, ఎస్‌కే సుభాని, పార్టీ నాయకులు పాశం ఆంజనేయులు, కూరాకుల స్టాలిన్, ఉస్తెల్ రాహెల్ బాబు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక గోవిందరాజులు, సహాయ కార్యదర్శి లంకే సాయి శ్రద్ధాంజలి ఘటించారు.

కూలి రేట్లు పెంచకపోతే

పని బంద్ చేస్తాం

విశాలాంధ్ర-విజయవాడ: ఆర్టీసీలో లోడింగ్, అన్‌లోడింగ్ కూలి రేట్లు పెంచకపోతే పని బంద్ చేస్తామని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో కార్గో రవాణా వ్యవస్థలో లోడింగ్ అన్‌లోడింగ్ పని నిర్వహించు లైసెన్స్ కూలీల సమస్యలపై ఆర్టీసీ సీటీఎం చంద్రశేఖర్, ఏటీఎం శేషగిరిరావు, మోహన్‌తో యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్ వెంకటసుబ్బయ్య, వేముల రాంబాబు, వి.వాసు, రాజమండ్రి నరసింహారావు, రవి తదితరులు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ప్రధానంగా కూలీల లోడింగ్ అన్‌లోడింగ్ చార్జీలు పెంచాలని కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కార్గో లో వస్తున్న ఇబ్బందులను సరిచేయాలని కార్గో సిబ్బందిని మంచిగా ఏర్పాటు చేయాలని కోరారు. కూలి డబ్బులు సమయానికి ఇవ్వాలని అలాగే స్కూటర్ స్టాండ్‌లలో హమాలీలకు మినహాయింపు ఇవ్వాలని అలాగే రవాణా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లపై చర్చ జరిగింది. చర్చల్లో అధికారులు మాట్లాడుతూ కార్గో రేట్లు పెంచలేదని పెంచినప్పుడు కూలి పెంచుతామని మిగతా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. యూనియన్ నాయకులు కూలి రేట్లు తక్షణం పెంచాలని లేకపోతే ఈనెల 30 నుండి పనిబందుకు ఆలోచిస్తామని గట్టిగా తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కూలీల నాయకులు మేస్త్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

సీపీఐ నాయకులు వెంకటకొండారెడ్డికి ఘన నివాళి

ఆయన మృతదేహంపై పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సీపీఐ నాయకులు గంగవరపు వెంకటకొండారెడ్డి (63) గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. కృష్ణలంక చలసాని నగర్ 17వ డివిజన్‌లోని కంచర్ల కోటయ్య రోడ్డులో నివాసం ఉంటున్న ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, సీపీఐ నగర కోశాధికారి మూలి సాంబశివరావు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, 17,18 డివిజన్ శాఖల ఇన్ ఛార్జ్ సంగంల పేరయ్య, నగర కార్యవర్గ సభ్యులు, విజయవాడ టాక్సీ సొసైటీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, సీపీఐ 18వ డివిజన్ శాఖ కార్యదర్శి అంబడిపూడి మోహన్ కుమార్, సీపీఐ 17వ డివిజన్ శాఖ కార్యదర్శి సయ్యద్ సుభానీ, 18వ డివిజన్ సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్, కోశాధికారి పాశం ఆంజనేయులు, స్థానిక సీనియర్ నాయకులు జల్ది చిన్నారావు, గుంజా చినన్నగోపాలం, 22వ డివిజన్ శాఖ కార్యదర్శి మూలి శివ, చలసాని నగర్ సీపీఐ సీనియర్ సభ్యులు ఉస్తేల రాహేల్ బాబు, నడింపల్లి అచ్చిబాబు కొండారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ...జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి ఆయన కృషిని నాయకులు, కార్యకర్తలు, సభ్యులు ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు.

బీసీ కమిషన్ మెంబర్‌గా డాక్టర్ మారేష్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ మెంబర్ గా తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని డాక్టర్ ఎన్ మారేష్ తెలిపారు. ప్రస్తుతం బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్న తనకు రాజ్యాంగబద్ధమైన బీసీ కమిషన్ మెంబర్ గా నియమించడం జరిగిందన్నారు.తన నియామకం పట్ల స్పందిస్తూ తనపై నమ్మకం ఉంచి బీసీ కమిషన్ మెంబర్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు.బీసీ నాయకుడిగా నాకు గుర్తింపునిచ్చి రాష్ట్ర అధ్యక్షుడిగా చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య,సజ్జల రామకృష్ణారెడ్డి విజయ సాయి రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు.కమిషన్ ఆశయాలకు అనుగుణంగా బీసీల రిజర్వేషన్లు పరిరక్షణ కోసం బీసీల హక్కుల కోసం విద్యా,ఉద్యోగాల్లో లభిస్తున్న రిజర్వేషన్ల కోసం కమిషన్ పరిధిలోని అధికారంలో ఉపయోగించుకొని తన విధులు నిర్వహిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనలలో 139 బీసీ కులాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలకు రక్షణ కవచంగా ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ పనిచేస్తుందని తెలియజేస్తున్నాను

భవిష్యత్తుకు చేతిరాత ముఖ్యం

విశాలాంధ్ర-విజయవాడ : అందమైన చేతిరాత విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమైనదని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు అన్నారు. జాతీయ చేతిరాత దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి చేతిరాత పోటీలకు ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్స్‌ని అందించారు. ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చేతి రాతలో నిపుణతకు ప్రయత్నించటం అభినందనీయం అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జిల్లా విద్యార్థులు రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. కలెక్టర్ తో పాటు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా, అమ్మబడి హ్యాండ్ రైటింగ్, కాలిగ్రఫీ ఇన్స్టిట్యూట్ చైర్మన్ లోలుగు శేఖర్, జాతీయ చేతిరాత నిపుణులు భువనచంద్ర పాల్గొన్నారు. అనంతరం అక్షరాన్ని అందంగా రాద్దాం పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. జతీయ స్థాయి చేతి రాత పోటీలు మే నెలలో దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా భువన చంద్ర వివరించారు.

భరతమాత ముద్దు బిడ్డ సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-విజయవాడ (తిరువూరు) : రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య కోటలు బద్దలు కొట్టడంలో కీలకపాత్ర పోషించిన ధైర్యశాలి భరతమాత ముద్దు బిడ్డ సుభాష్ చంద్రబోస్ అని ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.సుభాని అన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో తిరువూరు సుంకర వీరభద్రరావు భవన్‌లో సుభాష్ చంద్రబోస్ 127 జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ భారతదేశాన్ని బానిస దేశంగా మార్చి, మన దేశ సంపదన యథేచ్ఛగా దోచుకుంటూ...ప్రశ్నిస్తే అధికార మదంతో వికృత చర్యలు, దాడులు, హత్యలు, నిర్బంధాలు, అరెస్టులకు పాల్పడిన తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అన్నారు. నరరూప రాక్షసులపై యుద్ధానికి తానే స్వయంగా ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా సైన్యాన్ని తయారు చేసుకున్న సైన్యాధిపతి, దళపతి, భరతమాతను తెల్లదొరల చెర నుండి విడిపించిన నిజమైన దేశభక్తుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల్ మీరా, యూనిస్ ఇమ్రాన్ ,రవి ,శ్రీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యులు కందుకూరి మృతి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సీపీఐ 47వ డివిజన్ పార్టీ సభ్యులు కందుకూరి విద్యానంద సాగర్(58) మృతి చెందారు. మరణవార్త కుటుంబ సభ్యులు తెలపగా నివాసం వద్ద ఉంచిన విజయానంద సాగర్ భౌతికాయంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు. కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు తెలుసుకోగా విద్యానంద సాగర్ భార్య, ఇద్దరు కుమారులు (ఒకరికి వివాహం అవ్వలేదు), కుమార్తె ఉన్నారని, ఆర్టీసీ ఉద్యోగిగా యూనియన్ అధ్యక్షులుగా ఉన్నారని, సోమవారం సాయంత్రం విధి నిర్వహణలో అకస్మాత్తుగా మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. వీరు 1995 నుండి పార్టీ సభ్యుడిగా ఉంటూ డివిజన్ లోన్ పార్టీ కార్యక్రమాలకు చురుకుగా పాల్గొనేవారిని, స్థానిక మంచినీటి ఇతర సమస్యలపై పరిష్కారానికి కృషి చేసారన్నారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ నాయకులు ఆర్ యాకోబ్, కే రమణరావు, 47 ఇన్చార్జి డీ వీ రమణ బాబు, డివిజన్ కార్య దర్శి ఆర్ మైఖేల్, డివిజన్ సభ్యులు పి వెంకటేశ్వరరావు, ఏసు, చీమా రాంబాబు, ఇరుగు రత్నశేఖర్, ఆర్ ప్రభుదాసు, సి హెచ్ దేవదాస్, ఏ వెంకటేశ్వరరావు, టిఎంహెచ్ మాజీ హెడ్మాస్టర్ కొప్పెల్ల ప్రభాకర్, మాజీ హెచ్‌ఎం కే సరోజినీ, చిర్ల రామస్వామి, ఆర్టీసీ యూనియన్ కార్యదర్శి శంకర్, సహ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

అక్క చెల్లెమ్మల సొంత ఇంటి కల నెరవేర్చాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కంచికచర్ల : మండలంలోని గండేపల్లి గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేద అక్క చెల్లెమ్మల సొంత ఇంటి కలను సాకారం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 31.19 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేసి 22 లక్షలకు పైగా ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసుకుని అక్క చెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా వారి పేరు మీదే ఇళ్ళు,ఇళ్ళ పట్టాలను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి 15 రోజుల్లో

అందుబాటులోకి తీసుకురండి

కెనాల్ బండ్ గ్రీనేరి అభివృద్ధి చేయండి

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రానున్న 15 రోజుల్లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా మంగళవారం మధురానగర్‌లో నగర పాలక సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు. వెహికల్ డిపో వద్ద ఉన్న కెనాల్ బండ్ అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు పార్క్‌లో గ్రీనరీ అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధురానగర్‌లో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కనెక్టింగ్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పూర్ణానందపేట, ఏలూరు కాలువ వద్ద నిర్మించిన రోడ్లను పరిశీలించారు. ఫుట్ పాత్ రిపేర్లు చేయాలని, పేవర్ బ్లాక్స్ త్వరగా వేయాలని, ఏలూరు కెనాల్ బండ్‌లో మొక్కలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని, అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్, నారాయణమూర్తి పాల్గొన్నారు.

వంటనూనెల ట్రేడ్ వ్యాపారసంస్థలకు ప్రభుత్వం అండగా నిలవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలోని వంటనూనెల ట్రేడ్ ఓనర్స్ వ్యాపారాలను మరింత అభివృద్ధి దిశగా కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం విధించే పన్నులు విధానంతో పాటు విజిలెన్ యాక్ట్‌ను ఉపయోగించి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుని అండగా నిలబడాలని ఆంధ్రప్రదేశ్ ఎడిబుల్ ఆయిల్స్ ట్రేడ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి చీతిరాల వెంకట హరనాథ్ విజ్ఞప్తి చేశారు.గాంధీనగర్‌లోని విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఆయిల్ ట్రేడ్ వ్యాపారాలు ఎంతో బాగుండేవని గత కొంత కాలం నుండి విదేశాల నుండి దిగుమతి చేసుకొవటంతో పాటు ప్యాక్ చేసి రావటంతో తమ వ్యాపారాలు తగ్గిపోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం కుడా వ్యాపారాలు కుడా సరిగి జరగటంలేదని మరొపక్క కేంద్రం విధిస్తున్న పన్నుల భారం మరింత ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. గతంలో ఆయిల్ వ్యాపారస్తులకు విజిలెన్ యాక్ట్ ఉన్నప్పుడు రోజుకొక వ్యాపారస్తుడిని అరెస్టు చేస్తూ దుకాణంలో ఉన్న సరుకు మొత్తాన్ని సీజ్ చేసే చట్టం ఉండేదన్నారు.అనాడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ చట్టం నుండి యావత్ వ్యాపారస్తులను విముక్తి చేశారని తెలిపారు. అదేవిధంగా తిరిగి కేంద్ర ప్రభుత్వం వంటనూనె లూజ్ అమ్మకూడదని ప్యాకింగ్ మాత్రమే అమ్మాలని చట్టాన్ని తెచ్చినప్పుడు ఆయనే మన రాష్ట్రంలో ఆ చట్టాన్ని అమలు చేయకుండా నిలుపుదల చేశారని వివరించారు. తిరిగి 2023లో ఇదే లూజ్ ఆయిల్ ప్యాకింగ్ చట్టం కేంద్రం అమలు చేయమంటే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ యావత్ వ్యాపారస్తులను దృష్టిలో పెట్టుకుని ఆ చట్టాన్ని నిలుపుదల చేశారన్నారు.అయితే కేంద్రానికి 2017 నుండి పన్నుల రూపంలో తాము కట్టిన డబ్బును తిరిగి ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేసి అదుకొవాలని అలాగే తమ వ్యాపారాఅభివృద్ధి కోసం తాము సూచించే అంశాలను అమలు చేసే విధంగా ఒక సమావేశం నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎడిబుల్ ఆయిల్ డీలర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి చేతకొండ పరచక్రపాణి,ఉపాధ్యక్షులు నల్లమీడు గాంధీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-నందిగామ : ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి సందర్భంగా స్థానిక దీక్ష కాలేజ్ నందు జయంతి వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ నాయకులు షేక్ మౌలాలి మాట్లాడు తూ భారతదేశాన్ని బానిస దేశంగా మార్చి, భారతీయుల రక్త మాంసాలను పీక్కుతింటూ, దేశ సంపదన యథేచ్ఛగా దోచుకుంటూ ప్రశ్నిస్తే అధికార మదంతో వికృత చర్యలు, దాడులు, హత్యలు, నిర్బంధాలు, అరెస్టులకు పాల్పడుతూ 200 సంవత్సరాలు భారతదేశాన్ని కొల్లగొట్టిన తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అన్నారు. రవి అస్తమించని సామ్రాజ్య కోటలు బద్దలు కొట్టడంలో కీలకపాత్ర పోషించిన ధైర్యశాలి.నరరూప రాక్షసుల పై యుద్ధానికి తానే స్వయంగా ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా సైన్యాన్ని తయారు చేసుకున్న సైన్యాధిపతి దళపతి భరతమాతను తెల్లదొరల చెర నుండి విడిపించిన నిజమైన దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష కాలేజీ ప్రిన్సిపల్ అనీఫ్ ఏఐవైఎఫ్ అధ్యక్షులు జిల్లేపల్లి తుఫాన్ బాబు,ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మన్నే హనుమంతరావు, షేక్ జానీ, దీక్ష కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అక్క చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఆసరా

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : అక్క చెల్లెమ్మలకు ఆర్థికంగా చేయూతనిచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపేందుకే వైయస్సార్ చేయూత ఆసరా, 0 వడ్డీ, కాపు నేస్తం అమ్మ ఒడి తదితర సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు.జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు ఎండిఓ కార్యాలయం నందు జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగో విడతగా 36 కోట్ల 45 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన నమూనా చెక్కును రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను డ్వాక్రా మహిళలకు అందజేశారు.అనంతరం ఉదయభాను మాట్లాడుతూ గత చంద్రబాబు పాలనలో పొదుపు సంఘాలలోని అక్కాచెల్లెమ్మలకు రుణాలు మాఫీ చేస్తానంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి చెయ్యకపోగా 0 వడ్డీ పథకం రద్దు చేయడంతో మహిళలు ఆర్థికంగా చిదిగిపోయి అప్పుల పాలయ్యారన్నారు. కానీ నేడు మన జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆసరా నాలుగో విడత క్రింద రాష్ట్రవ్యాప్తంగా 6,394.83కోట్ల సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. దీంతో ఇప్పటికే మొత్తంగా 25,571 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఇచ్చిన మాటను సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. నేడు మన నియోజకవర్గ వ్యాప్తంగా 4218 స్వయం సహాయక సంఘాలకు గాను నాలుగో విడత కింద 36 కోట్ల 45 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరిగిందన్నారులి. ఈ విధంగా మహిళల కోసం ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ఏ రాష్ట్రంలో ఎన్నడూ అమలు చేయలేదని, ఒక ఆంధ్ర రాష్ట్రంలోనే అది జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమైందని ఇది ప్రతి ఒక్క మహిళ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మేక రమేష్ బాబు, మండల సమైక్య అధ్యక్షురాలు ధారావతు శ్యామల, కాకాని పద్మ, గంగిపోగు శిరీష వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ : సూర్యారావుపేట సెక్షన్, జూబిలీ ఇండోర్ సబ్ స్టేషన్, 11కేవీ డోర్నకల్ రోడ్డు ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ మైంటెనెన్సు నిమిత్తం 24వ తేది బుధవారం ఉదయం 8.00 నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీయల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ. సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సరఫరా నిలుపు ప్రదేశాలు :-

గోపాలరెడ్డి రోడ్డు, ప్రకాశం రోడ్, నక్కలరోడ్ , వెంకటరత్నం వీధి, భవానీ వీధి,విష్ణువర్ధనరావు వీధి, మాదిరెడ్డి వారి వీధి, కాళేశ్వరరావు రోడ్, డోర్నకల్ రోడ్డు, నరసింహారావు నాయుడు వీధి, గోవిందరాజులు నాయుడు వీధి, చిలుకు దుర్గయ్య వీధి, తాడేపల్లి వారి వీధి, పీసపాటి వారి వీధి మొదలగు ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడునని పేర్కొన్నారు. ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. డాక్టర్ ఎన్‌టీటీపీఎస్ విద్యుత్ కేంద్రం, విద్యుత్ మెయిన్ లైన్, ఏపీ ట్రాన్స్‌కో 220కేవీ గుణదల ఉపకేంద్రం ఆధునీకరణలో భాగంగా ఈ నెల 23 నుంచి 25వ తేది వరకు కొన్ని మార్పులు చేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్‌కో ఓ అండ్ ఎం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రణాళికా బద్ధంగా సమాయత్తం అయినా కొన్ని సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఏర్పడవచ్చన్నారు. అలా జరిగే విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ : కామినేని హాస్పిటల్స్ ఇతర వైద్య బృందం సహకారంతో ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సజ్జా ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేది గురువారం ప్రసాదంపాడులోని కృష్ణసాయి డెంటల్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ ఆవరణలో ఈ శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. జనరల్ మెడిసిన్, గుండె, ఊపిరితిత్తులు, దంత, కీళ్ల వ్యాధులు,గైనకాలజీ సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

వికసిత భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-గంపలగూడెం : సచివాలయం వద్ద మంగళవారం నాడు వికసిత భారత సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయితీ సర్పంచ్ కోట. పుల్లమ్మ అధ్యక్షత వహించారు, భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి .మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు కోదుమరు. సూర్య ప్రకాష్ (బుజ్జి) , జిల్లా బిసి మోర్చ కార్యదర్శి కే. నాగ గోపాల కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు నేరళ్ళ. యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి అంకుశం రావు,సూర్య ప్రకాష్ , వికసిత భారత సంకల్ప యాత్ర కోర్డనేటర్ పిల్లి. యలమంద , పంచాయితీ కార్యదర్శి గోగిరెడ్డి .శ్రీనివాసరెడ్డి , గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులోకి స్విమ్మింగ్ పూల్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక ఇండోర్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా టెక్నికల్ సమస్యలతో ఏర్పాటు చేయడం వలన అర్థాంతరంగా ఆగిపోవడం జరిగిన సంగతి తెలిసిందే.టెక్నికల్ సమస్యలు తెలుసుకొని పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం కోసం ఇంజనీర్ల సహాయం తీసుకుని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సహకారంతో పూర్తిస్థాయిలో కొత్త హంగులతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు కావడం జరిగిందని మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈ మేరకు మంగళవారం జరిగిన ట్రయల్ రన్ లో తానే స్వయంగా పాల్గొన్నట్లు అద్భుతమైన అనుభూతిని పొందినట్లు చెప్పారు. ఈ గణతంత్ర దినోత్సవం నుంచి పిల్లలకు, విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత కోచింగ్ ప్రముఖ కోచ్ పాండురంగారావు ద్వారా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్లు గింజపల్లి వెంకట్రావు, కొలగాని రాము, వైఎస్ఆర్సిపి నాయకులు కాశి కిషోర్, దువ్వల రామకృష్ణ,తన్నీరు నాగేంద్ర ,మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,RUBINA JAHAN (Old Name) W/o.Abdul Hakeem Resident of D.No.8-122/2, Masjid Street,Nidamanuru, Gannavaram-521104, A.P. I have changed my name as **RUBEENA JAHAN (New Name), W/o Abdul Hakeem.** Here after my name is know as **RUBEENA JAHAN (New Name) W/o Abdul Hakeem.**

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: విజయవాడ

O.S.NO.1838/2022

Between:
1. Peddadi kali Nageswara Rao and 3 others ... Plaintiffs

AND

1. Peddadi Vani Kumari
2. Peddadi Aditya
3. Peddadi Jahnavi
4. Peddadi Pavani .... Defendents

(Defendents 2 to 4 being minors, Rep. by 1st defendent)

To,
D1: Peddadi Vani Kumari, W/o Venu Gopal, R/o. D.No.1-3/16-5, Shaik Mastan Street, Kummaripalem Centre, Vidhyadharapuram, Vijayawada-12.

పై నెంబరు దావాలోని ప్రతివాదులకు వారి హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా వారు ది.12-2-2024 తేదీ ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేదీ: 12-2-2024

గోదవర్తి ప్రభుదాసు, వి. వెంకట రవికుమార్

న్యాయవాదులు, విజయవాడ

కోర్టు ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో I.P నెం: 39/2021

బిట్వీన్ :-
1) బేవర శివ
2) బేవర నాగవేణి......పిటీషనర్స్

మరియు

సత్రం రామ్ గోపాల్ మరియు 13 మంది ఇతరులు..........రెస్పాండెంట్స్

1వ రెస్పాండెంట్ : సత్రం రామ్ గోపాల్, హిందు, నివాసం: వించిపేట, విజయవాడ.-1

2వ రెస్పాండెంట్:- గోను జనార్ధనరెడ్డి, నివాసం: జి,ఎఫ్-4, బ్లాక్ నెం: 17, వాంబే కాలనీ, విజయవాడ -1, కృష్ణాజిల్లా.

4వ రెస్పాండెంట్: సతీష్ రెడ్డి, నివాసం: జి,ఎఫ్-4, బ్లాక్ నెం:2, వాంబే కాలనీ, విజయవాడ-1, కృష్ణాజిల్లా.

5వ రెస్పాండెంట్:నేరి శైలజ, భర్త వర ప్రసాద్, నివాసం: జి,ఎఫ్-5, బ్లాక్ నెం:11 , వాంబే కాలనీ, విజయవాడ-1, కృష్ణాజిల్లా.

8వ రెస్పాండెంట్: వి.రవి కుమార్, హిందు, నివాసం , ఇ-బ్లాకు వాంబే కాలనీ, విజయవాడ

11వ రెస్పాండెంట్: జె.శివరామ్, హిందు, కెరాఫ్ : బాలజీ మెడికల్ షాప్, దోర్నకల్ రోడ్డు , విజయవాడ.

12వ రెస్పాండెంట్ : నాగేంద్ర ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్ రిప్రజెంటెడ్ బై ప్రొయిటర్ శ్రీనివాసరావు, హిందు, ప్రకాష్ నగర్, విజయవాడ.

14వ రెస్పాండెంట్: శాంతి, భర్త : చంద్రశేఖర్, నివాసం: ఎఫ్,ఎఫ్-7, బ్లాక్ నెం: 17, వాంబే కాలనీ, విజయవాడ-1, కృష్ణాజిల్లా.

పై నెంబరు I.P లో పిటీషనర్ మీపై దివాలా పిటీషన్ దాఖలు చేయగా మీలో 1వ,2వ,4వ, 5వ,8వ,11వ,12వ,14వ రెస్పాండెంట్స్‌కు శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపిన తీసుకొన కుండా తిప్పిపంపిన కారణం చేత, ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేస్తూ పై రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం ది.14-02-2024నకు వాయిదా వేసినారు. సదరు 1వ,2వ,4వ,5వ,8వ,11వ,12వ,14వ రెస్పాండెంట్స్ మీరు స్వయం గానీ, లేదా మీ తరుపున న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టు వారి ఎదుట ది.14-02-2024 వతేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోన వలెను.లేనియెడల శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియచేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 14-02-2024

ఇట్లు: యం. సురేష్

పిటీషనర్ తరపు న్యాయవాది

రామా నగర్, విజయవాడ-3.

రైల్వే ఉద్యోగులకు 'మ్యాన్ ఆఫ్ ది మంత్'సేఫ్టీ అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో చర్యలు తీసుకున్న విజయవాడ డివిజన్‌లోని ముగ్గురు ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను మంగళవారం జీఎం అరుణ్‌కుమార్ జైన్ చేతుల మీదుగా అందజేశారు. రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్-ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.జీఎం భద్రత, సమయపాలన,సరుకు రవాణా లోడింగ్ పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా భద్రతపై దృష్టిని మరింత మెరుగుపరచడానికి ఫీల్డ్ సిబ్బందితో మరింత పరస్పర చర్య చేయాలని అధికారులను ఆదేశించారు. రైలు సర్వీసుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు.

అనంతరం డివిజన్‌లో సేఫ్టీ అవార్డులను పొందిన వారిని అభినందించారు. రైలు ప్రయాణాల విధుల్లో అసాధారణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతిచోట భద్రతా అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డు పొందిన వారిలో విజయవాడ ఆపరేటింగ్ విభాగంలో లోకో పైలెట్‌గా విధులు నిర్వహిస్తున్న జె.శ్రీధర్ ఈనెల 7వ తేదీన రైలు నెం 12510 గౌహతి- బెంగళూర్ ఉదయం 5.45 గంటలకు నెల్లూరు స్టేషన్ వద్ద క్రొగా నిర్మించిన అండర్‌పాస్‌కు ఎగువన ఉన్న ట్రాక్ వద్ద పగుళ్ళు గుర్తించి స్టేషన్ మేనేజర్,డిప్యూటీ సూపరింటెంట్‌కు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన వారు పీడబ్ల్యూఐ సిబ్బందికి సమాచారం తెలిపి ట్రాక్‌ను సరిచేశారు. అయన విధుల్లో చూపిన అప్రమత్తతో పెను ప్రమాదం తప్పింది.

నూజివీడులో అసిస్టెంట్ పాయింట్స్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న విశాజీ ఈనెల 15న ఉదయం 5.11 గంటలకు వట్లూరు స్టేషన్ నుండి గూడ్సు వెళ్ళుతున్న రైలులో ఒక బోగీ హాట్ యాక్సిల్ దెబ్బతిని ఉండటం గమనించి స్టేషన్ మేనేజర్‌కు, గేట్ మ్యాన్‌కు సమాచారం అందించారు. వారు వెంటనే రైలును ఆపి ఆ బోగీని తొలగించి రైలును ముందుకు పంపించారు.ఆదే విధంగా ఈనెల 21న తాడి స్టేషన్ నుండి వెళ్ళుతున్న గూడ్సు రైలు నుండి కుడా వ్యాగన్‌లో హాట్ యాక్సిల్ లక్షణాలు ఉండటంతో పాయింట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బయ్యవరం విజయ్‌కుమార్ గుర్తించి అధికారులకు సమాచారం అందించటంతో అనకాపల్లిలో గూడ్స్‌ను నిలిపివేసి ఆ వ్యాగన్‌ను తొలగంచటం జరిగింది దాంతో ప్రమాదం జరగకుండా కాపాడినందుకు ఈ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారిని విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ అభినందించారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ భవన్‌లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కట్ చేశారు. అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ.. నారా లోకేష్ జీవితం నేటి యువతరానికి ఆదర్శమని, కృషి, పట్టుదలతో ప్రజల నుంచి నాయకుడిగా ఎదిగిన ఘనత లోకేష్?కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలే తన కుటుంబంగా భావించి 3,200 కిలోమీటర్లకు పైగా ప్రజాగళమే తన గళమై ముందుకు సాగి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కార్యకర్తల సంక్షేమ నిధి సృష్టికర్తగా నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సంక్షేమాన్ని బుజానికెత్తుకొని వేలాది మంది కార్యకర్తలను ఆదుకోవడమే కాక.. వారిలో మనోధైర్యాన్ని నింపారన్నారు. పంచాయతీరాజ్ మంత్రిగా గ్రామాల్లో 23 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, ఎల్?ఈడీ బల్బులతో పాటూ గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. మరోవైపు ఐటీ శాఖ మంత్రిగా పెట్టుబడులు, కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయదంకా మోగించడం ఖాయమని చినబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్, నియోజకవర్గ అధ్యక్షులు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నగరంలోని 34 డివిజన్ లో మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ డివిజన్ నేతలు నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంఎస్ బేగ్ పాల్గొని కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. నేటి యువతకి నారా లోకేష్ రోల్ మోడల్ అని ఎంఎస్ బేగ్ ఈ సందర్భంగా అన్నారు. టీఎన్టీయూసీ పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సయ్యద్ నూరుద్దీన్, షేక్ అహ్మద్, మరియన్న దాస్, వీరబాబు, దుర్గారావు, లక్ష్మయ్య, దీన, రాజేశ్వరి, కిళ్ళి కొట్టు శ్రీనన్న, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం పశ్చిమ నియోజకవర్గ కార్యనిర్వాక కార్యదర్శి దాసరి దేవేంద్ర సాయి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌కు అతి గొప్ప ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): భారతదేశంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ శాంసంగ్, తాము ఇటీవల విడుదల చేసిన ప్రతిష్ఠాత్మక గెలాక్సీ ఎస్ 24 సిరీస్ రికార్డ్ స్థాయిలో ప్రీ-బుకింగ్‌లను పొందిందని, ఇది అత్యంత విజయవంతమైన ఎస్ సిరీస్‌గా నిలిచిందని ప్రకటించింది. ఈ నెల 18న దేశంలో ప్రీ-బుకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుండి భారతదేశంలోని 2.50 లక్షల కంటే ఎక్కువ మంది కస్టమర్‌లు గెలాక్సీ ఎస్ 24 స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేసారు. గెలాక్సీ ఎస్24 సిరీస్ యొక్క భారీ విజయం, కొత్త టెక్నాలజీని స్వీకరించడంలో భారతీయ వినియోగదారులు ముందుంటారని నిరూపిస్తోందని శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ పేర్కొన్నారు. గెలాక్సీ ఎస్24 సిరీస్ సాధించిన అపూర్వ స్పందనకు వినియోగదారులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజా సేవకులు సచివాలయ ఉద్యోగులు....

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : ప్రజల కష్టాలు తెలుసు కుంటూ... కన్నీళ్లు తుడుస్తూ.. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేస్తూ... అందరూ సంతోషంగా జీవించేలా చూ స్తున్న వలంటీర్ల సేవలు అమూల్యమైనవి. జగనన్నకు నచ్చిన.. జనం మెచ్చిన నిజమైన ప్రజాసేవకులు మన వలంటీర్లు.. అటువంటి వలంటీర్లతో వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి జనాబ్ ఆసిఫ్ గారు మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై వారి సేవలను ప్రశంసించారు. రానున్న రోజుల్లో కూడా ఇదే తరహాలో జగనన్న ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకూ చేర్చాలని, అవ్వతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ముల ఆనందంలో భాగం కావాలని ఆసిఫ్ ఆకాంక్షిం చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేశ్, భూపతి కోటిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు పక్కుర్తి రామకృష్ణ, మొక్కా సుజాత, పిల్లా ఆనంద్ కుమార్, అడ్డూరి సాయిశ్రీ, కొయ్యా నాగు, ఆకుల దిలీప్, సచివాలయ కన్వీనర్, సోషల్ మీడియా యాక్టివిస్ట్ మరుపిళ్ల దిలీప్, ఓలేటి శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాది వై. మురళి, 160, 161, 163, 164, 165 నంబర్ల సచివాలయల పరిధిలోని వలంటీర్లు పాల్గొన్నారు.

మా దృష్టికి వచ్చిన సమస్యలకు తక్షణమే పరిష్కారం

- వెలంపల్లి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : మా దృష్టికి వచ్చిన సమస్యలకు తక్షణమే పరిష్కారం చేస్తున్నామని వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గం లో ప్రతి గడపకు వెలంపల్లి శ్రీనివాస్ అనే నినాదంతో 64వ డివిజన్ కంద్రిక ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ఇస్తూ ప్రజలతో మాట్లాడారు. డివిజన్లోని స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నమన్నారు.మా దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో 64 డివిజన్ ను పూర్తిగా విస్మరించారన్నారు.అమరావతి పేరుతో రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మభ్య పెట్టాడన్నారు.విజయవాడ నగర అభివృద్ధికి చంద్రబాబు ఒక రూపాయి ఖర్చుపెట్టిన దాఖలాలు లేవన్నారు.సీఎం జగన్ ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి కృష్ణలంక రిటర్నింగ్ వాల్, ఆర్ఓబి, బ్రిడ్జిలు అభివృద్ధి చేశారన్నారు.గతంలో కొవ్వు బలిసిన వ్యక్తి బోండా ఉమా సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధిని తుంగలో తొక్కాడన్నారు.అవినీతికి, కబ్జాలకు అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ టిడిపి మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా అని విమర్శించారు.బోండా ఉమాను సెంట్రల్ నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారన్నారు.చంద్రబాబు మోసపూరిత రాజకీయాలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.సెంట్రల్ నియోజకవర్గంలో మంచి మెజార్టీతో సీఎం జగన్ కు గెలిచి గిఫ్టుగా ఇస్తామన్నారు.ఎమ్మెల్సీ రుహుల్లా మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కబరేస్తాన్ అభివృద్ధికి 50 లక్షలు, 20 లక్షలతో షాది ఖానా ప్రహరీ గోడ నిర్మాణం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్క మసీదు అభివృద్ధికి ముందు అడుగు వేసింది వైసిపి ప్రభుత్వం అని కొనియాడారు.సీఎం జగన్ గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదన్నారు.చంద్రబాబు ముందు నీ కొడుకుని అదుపులో పెట్టుకో అని సవాలు విసిరారు.ఎన్నికల సమయంలో నీ కొడుకు ఎన్ని సీట్లు అమ్ముకున్నాడో ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, సెంట్రల్ నియోకవర్గ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతిని బి ఆర్ టి ఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం దుర్గా పురంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా క్లబ్ గౌరవ అధ్యక్షురాలు,డివిజన్ కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి బలరామ్ హాజరయ్యారు. ఈ సందర్భముగా క్లబ్ అధ్యక్షులు వాకర్ డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ మాట్లాడుతూ నేతాజీ చూపిన బాట లో నడవాలని, మరణం లేని మహనీయుడిని మల్లీశ్వరి బలరామ్ అన్నారు,తొలుత నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి కొండాయ గుంట రాము, కోశాధికారి గుర్రం ఏడు కొండలు,వి.విశ్వేశ్వరయ్య,పోతుల విల్సన్ రాజు, పసుపులేటి రమేష్,ఈమని శ్రీధర్,జాని,మల్లు దుర్గా రెడ్డి,నాగ మల్లిక, షఫీ,పి,ఏసు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నగరంలోని 34 డివిజన్ లో మంగళవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ డివిజన్ నేతలు నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎంఎస్ బేగ్ పాల్గొని కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. నేటి యువతకి నారా లోకేష్ రోల్ మోడల్ అని ఎంఎస్ బేగ్ ఈ సందర్భంగా అన్నారు. టీఎన్టీయూసీ పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సయ్యద్ నూరుద్దీన్, షేక్ అహ్మద్, మరియన్న దాస్, వీరబాబు, దుర్గారావు, లక్ష్మయ్య, దీన, రాజేశ్వరి, కిళ్ళి కొట్టు శ్రీను, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం పశ్చిమ నియోజకవర్గ కార్యనిర్వాక కార్యదర్శి దాసరి దేవేంద్ర సాయి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

26న లౌకిక కవనం-కవిగాయక సమ్మేళనం

సమన్వయ కమిటీ సభ్యులు వొరప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రిపబ్లిక్ డే సందర్భంగా 'భారత రాజ్యాంగం-లౌకిక విలువలు' అంశంపై 'లౌకిక కవనం'(కవిగాయక సమ్మేళనం) నిర్వహించబడుతుందని, సమన్వయ కమిటీ సభ్యులు వొర ప్రసాద్ తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్ లో మంగళవారం విలేఖర్ ల సమావేశంలో సాహితీస్రవంతి, సమన్వయ కమిటీ సభ్యులు వొరప్రసాద్, కామ్రేడ్ జి.ఆర్.కె. అండ్ పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, ప్రముఖ కథారచయిత వేంపల్లి షరీఫ్, జాషువా సాంస్కృతిక సమితి బాధ్యులు గుండు నారాయణ, ఎక్స్ రే సాహిత్యసేవా సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజనేయరాజు లు పాల్గొని మాట్లాడుతూ మనదేశ రాజ్యాంగంలోని లౌకిక విలువల ప్రాధాన్యతను చాటుతూ జరిగే 'కవిగాయక సమ్మేళనం' ప్రారంభ సభలో ఎం.డి. ఇంతియాజ్, ఐ.వి. రావు, ఖాదర్ మొహియుద్దీన్, గుంటూరు లక్ష్మీనరసయ్య, చల్లపల్లి స్వరూపరాణి, మందరపు హైమవతి పాల్గొంటారన్నారు. లౌకిక కవనం కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 వరకు కొనసాగే సభలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి కవులు, సాహిత్య కళాభిమానులు, గాయకులు, రచయితలు పాల్గొని బహుళ సంస్కృతుల, బహుళ మతాల సమాహారంగా ఉన్న మనదేశంలో ఏ విధమైన మతతత్వ, నిరంకుశ ధోరణులకు అవకాశం లేదని, రాజ్యాంగస్ఫూర్తిని, లౌకికి విలువలను ప్రతిబింబిస్తూ సందేశాలిస్తారన్నారు. 'లౌకిక కవనం' కవిగాయక సమ్మేళనం సమన్వయ కమిటీ సభ్యుల నిర్వహణలో 4 సెషన్ లుగా నిర్వహించబడుతుందన్నారు.

ఎమ్మెల్యే సామినేని పరామర్శలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : కొనకంచిగ్రామానికి చెందిన సంగేపు కోటేశ్వరరావు ఇటీవల కాలంలో మరణించారనే విషయాన్ని తెలుసుకుని మరియు కనగాల సుబ్బయ్య. భార్య అనారోగ్యంతో మరణించారనే విషయాన్ని తెలుసుకొని మంగళవారం వారి స్వగృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వీరి వెంట మండల పరిషత్ ఉపాధక్షులు కనగాల. శ్రీనివాసరరావు పాల్గొన్నారు.

తలుపులు తెరుచుకున్న అంగన్వాడీ కేంద్రాలు

విధులకు హాజరైన అంగన్వాడీ సిబ్బంది

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లోని 30 అంగన్వాడీ కేంద్రాలు మంగళవారం తలుపులు తెరుచుకునాయి. గత నెల 12వ తారీకునుంచి నిరవధిక సమ్మెకు తరలి వెళ్లిన అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది మంగళవారం నుంచి విధులకు హాజరైనారు. గత నెల 15వ తారీఖున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ద్వారా అంగన్వాడీ కేంద్రాలను తెరిచిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల నుంచి విధులకు హాజరైన సిబ్బంది స్టాక్ రిజిస్టర్లను,నిలవ ఉన్న నిత్యావసరాలస్టాక్, బియ్యం తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. చిల్లకల్లు ప్రాజెక్ట్ అధికారి. లక్ష్మి భార్గవి. ఏసి డి సి ఓ నాగమణి. సూపర్ వై జర్ ఉ షా ఆదేశాల మేర బాధ్యతలను తీసుకున్నామని మండల అంగన్వాడీ ల నాయకురాలు. కాకాని. సువో శల తెలిపారు.మా అంగన్వాడీ లకు సహకరించిన ప్రతి ఒకరికి పేరు పేరు న కృతజ్ఞతలు తెలిపారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను లో మంగళవారం నాడు షిరిడి సాయి బాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. సుభాష్ చంద్ర బోసు గొప్ప దేశభక్తిపరుడని, మీ రక్తాన్ని ధారపోయండి-మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చి స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా సేవ కమిటీ గౌరవ అధ్యక్షులు పొట్టి. పున్నయ్య, పూటుకూరు. యజ్ఞకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణం, నామార్చన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలను పురస్కరించుకొని ఆర్ కె కోకోనట్స్ ఆధ్వర్యంలో గాంధీనగరం రాజగోపాలచారి కూరగాయల మార్కెట్ సమీపాన మూడు రోజులపాటు భక్తి ప్రపత్తులతో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం, అఖండ రామ నామార్చన మంగళవారంతో శాస్త్రోక్తంగా ముగిశాయి. మూడు రోజుల సీతారామ కళ్యాణం, రామ నామార్చనలను బోయి రామకృష్ణ, కరణం ప్రసాద్, బోయి శ్యాము, కె శివ, దుర్గేశ్ రెడ్డి, పోలిశెట్టి శ్రీనివాస్, ఆలమూరి శ్రీను తదితరులు నిర్వహించి భక్త జనులకు ప్రసాద వితరణ చేశారు.

పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వచ్చే 15 నుంచి 20 రోజుల్లో రివర్ ఫ్రంట్ పార్క్ పూర్తి చేసి ప్రజల ఆనంద విహారానికి అందుబాటులోకి తీసుకురావాలని, కృష్ణానది ఒడ్డును అత్యంత ఆహ్లాదకరంగా సుందరంగా తీర్చిదిద్దాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ మంగళవారం రివర్ ఫ్రంట్ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలంటే కేవలం ముఖద్వారం నుంచి వెళ్లి చివరి వరకు పనులు పూర్తి చేయాలంటే కష్టమని, వెనక వైపు నుంచి కూడా ఒక మార్గాన్ని ఏర్పాటు చేసి ఇరువైపులా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబడి సుందరంగా, ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటుకు కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వర డీపీ స్టేషన్ వరకు 1.25 కి.మీ పొడవున సుమారు రూ.7.8 కోట్ల నగర పాలక సంస్థ నిధులు, రూ.4.5 కోట్లు అర్బన్ గ్రీనరీ వ్యయంతో నిర్మాణం జరుగుతున్న రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కును ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీ కెనాఫీ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, రోడ్లు, బేస్‌మెంట్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర వాసులకు అభివృద్ధితో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు వీఎంసీ ప్రణాళికబద్ధంగా పార్కులను అభివృద్ధి చేస్తోందని, నదీతీరంలో సాయంత్ర వేళ కుటుంబ సభ్యులతో గడిపేందుకు రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కును సందర్శించేవారి సౌకర్యం కోసం భారీ సంఖ్యలో వాహనాల పార్కింగ్‌కు అనువుగా స్థలాన్ని కేటాయించాలని. పార్కు ఎంట్రన్స్, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆకర్షణీయమైన ట్రీ ఫౌటెన్ స్టైల్ ఆర్చి, ఇంకా రాత్రివేళ్లలో కళ్లు మిరిమిట్లు గొలిపేలా ఆర్చికి, లోపల వాకింగ్, సైక్లింగ్ ట్రాకింగ్కు కాంతి వంతమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కారక్రమంలో పలువురు వీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారిపై చర్యలు తీసుకోవాలి.

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె. శిల్ప అవినీతిపై సాక్ష్యాధారాలతో సహా జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించు కున్నప్పటికీ, శాఖాపరమైన చర్యలు తీసుకోవటంలో తాత్సారం చేస్తుండటం పట్ల తాను హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నట్లు కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నె సాత్విక స్పష్టం చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంపీడీవో అవినీతి గురించి సాక్ష్యాధారాలతో సహా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్తు సీఈఓకి, జిల్లా పంచాయతీ అధికారికి, డ్వామా పిడి, కమీషనర్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ వారికి రిప్రెజెంటేషన్స్ ఇవ్వటం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాత్విక మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కింద పేరకలపాడు గ్రామం లో చేపట్టిన పనులకు తాను తన సొంత నిధులు రూ. 1,11,550/- ఖర్చుపెట్టి నట్లు తెలిపారు. తాను పెట్టిన సొమ్ము చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ కి పలుమార్లు అర్జీలు పెట్టానని, తమ గ్రామ పంచాయతీకీ ఆదాయం లేనందున సహాయం చేయవలసిందిగా కోరినట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ మండల పరిషత్తు నిధుల నుండి ఇవ్వవలసిందిగా సూచించినప్పటికీ తనకు డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేయడం జరిగింది.ఈ విషయంపై తనకు సమాచారం ఇవ్వాలంటూ సమాచార కమిషనర్ కు విన్నవించుకొనుగా, ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలించగా ఆర్ సి నెంబర్ 25/2022/ఏ తేదీ 28- 8-2022న 1,64,400/-రూపాయలు ఖర్చు చేసినట్టుగా, తాను చెల్లించిన వాటికి కూడా ఎంపీడీవో చెల్లించినట్టు గా నకిలీ బిల్లులు పెట్టి, ఎంపీడీవో క్లెయిమ్ చేయడం జరిగింది. ఈ విషయం పై ఎంపీడీవోని ప్రశ్నించగా ఆమె అహంకారపూరితంగా సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయం పై జిల్లా ఉన్నతాధికారులకు ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలని సాక్ష్యాధారాల తో సహా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత రెండు నెలలుగా జిల్లా పరిషత్ సీఈఓకి ఎంపీడీవో పై తీసుకున్న శాఖాపరమైన చర్యలు గురించి తెలపగలరని పలుమార్లు విచారించినప్పటికీ, ఆమెపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేయుటం పట్ల సాత్విక తన బాధను వ్యక్తం చేశారు. తక్షణం ఇటువంటి అవినీతి అధికారి పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నందున, తాను హైకోర్టును ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవినీతి అధికారిపై శాఖాపర మైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయవలసిందిగా జిల్లా ఉన్నతాధికారులకు సాత్విక విజ్ఞప్తి చేశారు.

మాదాల వీరయ్యకి సన్మానం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు గ్రామంలో మంగళవారం మాదల వీరయ్య చౌదరి స్వగృహంలో ఆయన కి ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సౌజన్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మాదాల వీరయ్య చౌదరి ని నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాదల వీరయ్య చౌదరి కి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల జెసిఎస్ కన్వీనర్ కన్నమాల శామ్యూల్ మరియు రాష్ట్ర పూసల కార్పోరేషన్ డైరెక్టర్ చేని కుమారి కాపునాడు అధ్యక్షుడు సుంకర ఆంజనేయులు రాష్ట్ర బీసీ వైసీపీ నాయకులు చేని రాంబాబు కాపునాడు నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు ఎస్సీ సెల్ నాయకులు పొద్దుటూరు రాజశేఖర్ కత్తుల వెంకటేశ్వర్లు వేమవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని వీరయ్య చౌదరి ని ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత వీరయ్య చౌదరి మాట్లాడుతో ఉదయభాను కి నేను వైసీపీ పార్టీగెలుపు కోసం చేసిన సేవను గుర్తించి పదవి నాకు ఇచ్చినందుకు వారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అనంతరం మాట్లాడుతూ నా శక్తి కొలది పోరాడి ఉదయభాను ని ఎమ్మెల్యేగా గెలిపించుకొని మంత్రిగాను అలాగే జగన్మోహన్ రెడ్డి సీఎంగా చేయడానికి కష్టపడి పనిచేసి బాను నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా పని చేస్తాను అని అన్నారు.

నెలాఖరులోగా సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణం నుండి చిలకల్లు వరకు సుమారు 14 కోట్ల రూపాయలతో నిర్మించిన మెయిన్ రోడ్డు నందు సెంట్రల్ లైటింగ్ ఈ నెలాఖరులోగా ప్రజలకు అందజేయడానికి స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కృషి చేస్తున్నారని, మరో వారం రోజుల్లో సెంట్రల్ లైటింగ్ కోటి రూపాయల ఖర్చుతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. అలాగే బైపాస్ రోడ్డు దగ్గరలో వైఎస్ఆర్ విగ్రహ ప్రాంతంలో ఒక మినీ ఫౌంటెన్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ఈ మేరకు మంగళవారం అక్కడ జరుగుతున్న లైటింగ్ పనులను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రావు, వైఎస్ఆర్సిపి నాయకులు కాశి కిషోర్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.